


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

**✳ ఆధ్యాత్మిక అన్వేషణ....**

'ఇదంతా నాదే' అని మొదలై,

'ఇదంతా నేనే' అని ముగుస్తుంది.



✳ సత్యం అర్థమైతే - **జ్ఞానం.**

సత్యం అనుభవమైతే - **విజ్ఞానం.**

✳ **దేవుడు** అనుభవంలోకి రానంత వరకే దేవునికి, తనకూ ఉనికి.

అనుభవంలోకి వస్తే ఒక్కనికే ఉనికి.

ఇదే 'జీవబ్రహ్మైక్య యోగం' అంటే.

✳ ఎవరు '**జ్ఞాన**' జలంతో నిండిన '**ధ్యాన**' సరస్సులో స్నానం చేస్తారో,

వారు సర్వోత్కృష్టమైన '**మోక్ష**' స్థితిని పొందుతారు.

✳ మీకు నచ్చినా, నచ్చకపోయినా ప్రపంచం ఇలాగే ఉంటుంది.

- నచ్చితే జీవించండి.
- నచ్చకపోతే ధ్యానం చేయండి.